హరీశ్‌రావును కలిసిన బీఆర్ఎస్ నేతలు

ఎమ్మెల్యే హరీశ్‌రావుతో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, నాయకులు

కోహీర్, మార్చి 31: ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివ కుమార్, ఏఐబీఎస్ఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఏఐబీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు కిషన్ నాయక్, గిరిజన సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు రఘురాం రాథోడ్ ఆదివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను కలిశారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

గురుస్వామి జయప్రకాశ్‌కు 'అయ్యప్ప సేవారత్న'

జయప్రకాశ్ గురుస్వామికి అవార్డు ఇస్తున్న పీఠాధిపతి వంకర భారతిస్వామి

సంగారెడ్డి, మార్చి 31: అయ్యప్ప మాల ధారణతో అత్యధిక సార్లు అయ్యప్ప స్వామిని దర్శించుకొని ఎంతో మందికి మాలధారణ చేసిన గురుస్వామి జయప్రకాశ్‌కు అయ్యప్ప సేవారత్న అవార్డు అందజేశారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని రామంతాపూర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో తెలంగాణ అయ్యప్ప ఐక్యవేదిక ఆధ్వర్యంలో పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దనండ శంకర భారతిస్వామి చేతుల మీదుగా అవార్డు అందజేశారు. అనంతరం సంగారెడ్డి పట్టణానికి చెందిన అయ్యప్ప స్వామి గురు స్వాములు జయప్రకాశ్ గురుస్వామిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనప్రియ రాజు, శ్రీశైలం, పాండువర్మ, పరమేశ్వర్‌గౌడ్, విశ్వనాథ్ రావు, రాము, మాణిక్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, సాగర్, గుండ్లపల్లి నరేశ్‌కుమార్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి జిన్నారం వైస్ ఎంపీపీ

కాంగ్రెస్‌లో చేరిన వైస్ ఎంపీపీ గంగు రమేశ్, ఊట్ల మాజీ సర్పంచ్ శివరాజ్

జిన్నారం, మార్చి 31: జిన్నారం మండల వైస్ ఎంపీపీ గంగురమేశ్ బీఆర్ ఎస్ నుంచి తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. ఆయన అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ నివాసంలో వైస్ ఎంపీపీ గంగురమేశ్‌తో పాటు ఊట్ల గ్రామ మాజీ సర్పంచ్ జింకల శివరాజ్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాట శ్రీనివాస్‌గౌడ్ కాంగ్రెస్ కండువాలను కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ రవీందర్‌గౌడ్, పార్టీ మండలాధ్యక్షుడు వడ్డె కృష్ణ, గడ్డపోతారం ఎంపీటీసీ జనాబాయి, సోలక్‌పల్లి మాజీ సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజు గౌడ్ ఉన్నారు.

బెట్టింగ్ జోరు.. యువత బేజారు!

- ఐపీఎల్‌పై ఊపందుకున్న పందేలు
- ఆన్‌లైన్ వేదికగా యథేచ్ఛగా దందా
- రూ.వంద నుంచి రూ.లక్షలు చేతులు మారుతున్నవైనం

ముసిపల్లి, మార్చి 31: ఈ బంతికి పక్కా సిక్స్.. లేదు వికెట్.. లేదులేదు.. ఈ ఓవర్‌లో ఐదు ఫోర్లు.. లేదా నాలుగు సిక్స్‌లు పడ తాయి.. టాస్ గెలిచిన జట్టే బ్యాటింగ్ చేస్తోం ది. ఫలానా ఆటగాడు మ్యాచ్‌ను మలుపుతి ప్పుతాడు అంటూ.. రూ.పది వేలు బెట్టు.. ఐపీఎల్ సీజన్ ఇలా మొదలైందో లేదో బెట్టిం గులు ఊపందుకున్నాయి. గ్రామం, పట్టణం ఏదైతేనేమీ బెట్టింగ్‌లు జోరుగా సాగుతున్నా యి. మార్చి 22న ఐపీఎల్ ఆరంభమైనప్పటి నుంచి బెట్టింగ్ రాజులకు పండుగే పండుగ.. పందెం రాయుళ్లు అడ్డాలను ఏర్పా టు చేసు కొని, ఆన్‌లైన్, సెల్ ఫోన్లలో వారికి తెలిసిన కోడ్ భాషల్లో బెట్టింగ్‌ఖు పాల్పడుతున్నారు.

టాస్ నుంచి బాల్ టూ బాట్

మ్యాచ్ ప్రారంభం నుంచి టీవీలకు అతు క్కుపోయి బంతి బంతినీ ఉత్కంఠంగా వీక్షి స్తూ పందేలు కాస్తున్నారు. దీంతో రూ.లక్షలు చేతు లు మారుతున్నాయి. పందెం రాయు ళ్లలో ఎక్కువ మంది విద్యార్థులు, యువకులే ఉన్నారని పలువురు చెబుతున్నాడు. ఐపీఎల్ క్రికెట్ సీజన్ ప్రారంభం ఉంచి గ్రామీణ, పట్టణ ప్రాం తాల్లో యువకులు, విద్యార్థులు ఎక్కువగా క్రికెట్‌పై ఆసక్తి కనబరుస్తున్నారు. కొన్నేళ్లుగా టీ20 మ్యాచ్‌లు ప్రేక్షకులను అలరి స్తున్నాయి. వేసవి వచ్చిందంటే చాలు ఇండి యన్ ప్రీమియం లీగ్(ఐపీఎల్)కోసం ఎంతో మంది ఎదురుచూస్తున్నారు. ప్రతిరోజూ మ్యాచ్‌లు ప్రారంభమ య్యే సమయానికి టీవీల ముందు అతుక్కుపోతున్నారు. టాస్ ప్రారంభం నుంచి బాల్ టు బాల్, పరుగులు, వికెట్లు, కొంత మంది బ్యాట్‌మెన్‌లపై ఎన్ని పరుగులు చేస్తారో ఈ విధంగా కూడా బెట్టి గ్‌లు కడుతున్నారు.

మండల వ్యాప్తంగా బెట్టింగ్‌ల తీరు

మండలంలో ఐపీఎల్ బెట్టింగ్‌లు జోరుగా కోనసాగుతున్నాయి. కొంతమంది వారికి అనువైన రీతిలో బెట్టింగ్‌కు పాల్పడుతు న్నారు. మరికొంత మంది స్నేహితులు సమూ హంగా ఏర్పడి బెట్టింగులు కాస్తున్నారు. ఇంకొంత మంది క్రికెట్ ఆటపై అనుభవం గల వ్యక్తుల సాయంతో బెట్టింగ్‌లు కాస్తున్నారు. ఈ బెట్టింగ్ వ్యవహారం మండల కేంద్రమైన ముసిపల్లితోపాటు మండలంలోని ప్రధాన చౌరస్తాలో జోరుగా జరుగుతున్నట్లు స్థానికు లు చర్చించుకుంటున్నారు.

బెట్టింగ్ ఎలా జరుగుతుందంటే..

ఆటల్లో బెట్టింగ్ రకరకాలుగా జరుగుతు న్నది. కొంత మంది గ్రూపులుగా ఏర్పడి బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు. మరికొంత మంది పలువురి సాయంతో బెట్టింగ్‌లు నిర్వ హిస్తున్నారు. మ్యాచ్ అయిపోగానే వారివారి బెట్టింగ్‌లలో ఎవరికీ ఎవరు ఎంత ఇవ్వాలో చివరికి లెక్క చూసుకుంటున్నారు. ఒకటికి రెండు, రెండుకు మూడు రెట్లు ఈ విధంగా బెట్టింగ్‌లు కాస్తున్నారు. వందల నుంచి లక్షల వరకు బెట్టింగ్‌లు పెడుతున్నారు.

ఆన్‌లైన్, సెల్‌ఫోన్‌ల ద్వారా..

- క్రికెట్‌లో బెట్టింగ్‌లు వివిధ రకా లుగా ఉన్నాయి. ముఖ్యంగా ఒక టీం టాస్ గెలిచే విషయంలో బెట్టింగ్ పెడతారు. అదేవి ధంగా ఏయే టీం ఎన్ని పరుగులు చేస్తాయి. ఏ టీం గెలుస్తుంది. ఏ బ్యాట్స్‌మెన్ ఎన్ని పరు గులు చేస్తాడు? అనే విషయాలపై బెట్టింగ్‌లు చేస్తున్నారు. ఇవేకాక ఏ బౌలర్ ఎన్ని వికెట్లు తీస్తాడు. బౌలర్ బాల్ వేసే ముందు ఆ బాల్‌కు ఎన్ని పరుగులు వస్తాయి. ఈ విధంగా బెట్టింగ్‌లు నడుస్తున్నాయి.
- క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడే వారు ఎక్కువగా ఆన్‌లైన్, సెల్ ఫోన్‌ల ద్వారా తమ పని కానిచ్చేస్తున్నారు. ఎవరితో బెట్టింగ్ చేయదల్చుకున్నారో వారితో ఆన్‌లైన్, సెల్ ఫోన్ ద్వారా బెట్టింగ్ చేస్తున్నారు. బెట్టింగ్‌కు పాల్పడే వారు ఇతరులకు అర్థంకాకుండా కోడ్ భాషలు ఉపయోగిస్తున్నారు. కోడ్‌ల ప్రకారం బెట్టింగ్‌లు పెడుతున్నారు. వారు గెలిస్తే దానికి సంబంధించిన డబ్బును ఇవ్వ డం జరుగుతుంది. అంతేకాక బెట్టింగ్‌లకు పాల్పడే వారు వారి బ్యాంకు ఖాతాల్లో కనీస నగదు నిల్వలు ఉండేలా చూసుకుంటారు. బ్యాంక్ ఖాతాల్లో డబ్బు నిల్వ చూపించి ఆన్ లైన్ ద్వారా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నారు.

దారితప్పుతున్న యువత!

క్రికెట్ బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిలో ఎక్కువగా యువత ఉన్నట్లు సమాచారం. ఎక్కువగా బెట్టింగ్‌లకు పాల్పడుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలుస్తోంది. కొంత మంది బెట్టింగ్‌లకు పాల్పడే వారు బంగారు ఆభరణాలను సైతం తాకట్టు పెడుతున్నట్లు సమా చారం. ఏది ఏమైనా బెట్టింగ్‌తో ఎంతో మంది ఆర్థికంగా చితికిపోతున్నారు. అంతేగాక మ్యాచ్‌ల సమయంలో వారి విలువైన సమయాన్ని వృథా చేసుకుంటు న్నారు. గతంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌ లలో ఇలా బెట్టింగ్‌లకు పాల్పడుతున్న వారిని ఎవ్వరూ పట్టించుకోలేదు. బెట్టింగ్ రాజులపై సంబంధిత అధికా రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవ సరం ఉందని పలువురు కోరుతున్నారు.

బోర్పట్లకు 'సిద్ధాంత శిరోమణి'

పంచాంగాన్ని ఆవిష్కరిస్తున్న బ్రాహ్మణ సమాజం సభ్యులు

సంగారెడ్డి కలెక్టరేట్/సంగారెడ్డి, మార్చి 31: భారతీయ సిద్ధాంత గణనలో 84 ఏండ్లుగా బోర్పట్ల వంశీయులు ప్రతిభావం తులుగా, పంచాంగ కర్తలుగా రాణిస్తున్నారని బ్రహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సురే శ్‌జోషి అన్నారు. ఆదివారం సంగారెడ్డి మం డలం ఈశ్వరాపురంలోని సప్తప్రాకారయుత శ్రీభవానీ మాత ఆలయ వార్షికోత్సవ వేడు కల్లో భాగంగా యువ సిద్ధాంతి బోర్పట్ల రాఘవేంద్రచార్యులకు సిద్ధాంత శిరోమణి బిరుదు ప్రదానం చేశారు. అనంతరం నూతన తెలుగు సంవత్సరాది ఉగాది క్రోది నామ సంవత్సర పంచాంగాన్ని ఆవిష్కరిం చారు. సూపర్ సింగర్ కంటెస్ట్ విన్నర్ సుమ నస శర్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవా రికి ప్రత్యేక పూజలు చేశారు. ఈశ్వరాపురం లోని భవానీ మాత ఆలయంలో లక్ష దీపోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలి గించి భక్తిభావాన్ని చాటారు. ఈ కార్యక్ర మంలో దుర్గా భవానీ క్షేత్ర ధర్మాధికారులు కమలంపేట రాధాకృష్ణమూర్తి శర్మ, సంఘం ఉపాధ్యక్షుడు వేలూరు సురేశ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జనమంచి విఠలే శ్వర శర్మ, సంతోష్ శర్మ, సూర్యనారాయణ శర్మ, చంద్రశేఖర శర్మ పాల్గొన్నారు.

నేటి నుంచి 'పోలీస్ యాక్ట్'

సంగారెడ్డి, మార్చి 31: జిల్లాలో శాంతిభ ద్రతలను దృష్టిలో పెట్టుకొని నెల రోజులు 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని, పోలీ సుల అనుమతి లేకుండా సభలు, సమావేశా లైనా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్పీ చెన్నూరి రూపేశ్ ఆదివారం ప్రకటనలో హెచ్చరించారు. జిల్లాలో శాంతి భద్రతల పరి రక్షణకు 30, 30(ఎ) పోలీస్ చట్టం 1861 ప్రకారం ఏప్రిల్1వ తేదీ నుంచి 30 వరకు అమలులో ఉంటుందని తెలిపారు. పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధ ర్నాలు, ర్యాలీలు, మైకు పెట్టుకొని తిరగడం, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు, నిరా హార దీక్షలు నిర్వహించరాదని కోరారు. ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేపట్టరాదని ఎస్పీ స్పష్టంచే శారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు సహకరించాలని కోరారు. పోలీ సుల అనుమతి లేకుండా సమావేశాలు ఏర్పా టు చేస్తే సంబ ధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

రఘునందన్‌రావుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు

రాష్ట్ర ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి, మార్చి 31: బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, మాజీ మంత్రి హరీశ్‌రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డిలపై బీజేపీ లోక్‌సభ అభ్యర్థి రఘునందన్‌రావు చేసిన వ్యాఖ్యలపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్‌కు ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఫిర్యాదు చేశారు. శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాల యంలో కమిషనర్‌ను కలిసి బీజేపీఅభ్యర్థి రఘునందన్‌రావు వ్యక్తిగత దూషణలతో బీఆ ర్ఎస్ అభ్యర్థి, మాజీ మంత్రి దుబ్బాక ఎమ్మె ల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసి మనోభావా లను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు. పరుష పదజాలంతో ఎన్నికల నియమావళిని ఉల్లం ఘించారని, బీజేపీ అభ్యర్థిపై ఎన్నికల నియ మావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజాక్షేత్రంలో అన్ని రాజకీయ పార్టీ లకు సమాన హక్కులు కలిగి ఉన్న విషయం బీజేపీ అభ్యర్థికి తెలియదా అన్ని ప్రశ్నిం చారు. మనోభావాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసిన వారిలో కాసాల బుచ్చిబ్రెడ్డి ఉన్నారు.

స్పందించిన ఎన్నికల సంఘం

బీజేపీ లోక్‌సభ అభ్యర్థిపై సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ చేసిన ఫిర్యాదుపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ స్పందించారు. వెంటనే జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ వల్లూరి క్రాంతికి ఆదేశాలు జారీ చేశారు. బీజేపీ అభ్యర్థి చేసిన వ్యాఖ్యలపై వచ్చిన ఫిర్యాదును ఆధారంగా చేసుకొని విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విచారణ నివేదికలు రాష్ట్ర ఎన్ని కల అధికారికి అందజేయాలని జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వైభవంగా మల్లన్న స్వామి జాతర

గంపల ఊరేగింపులో కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, మార్చి 31: ఆర్సీపురం డివిజన్‌లోని శ్రీనివాస్‌నగర్ కాలనీలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. జాతర సంద ర్భంగా ఆలయాన్ని సుంద రంగా ముస్తాబుచేసి స్వామివా రికి ప్రత్యేక పూజలు చేశారు. పోతరాజుల విన్యాసాల మధ్య మహిళలు గంపలను ఎత్తుకొని ఊరేగింపుగా వచ్చి స్వామివారికి సమర్పించారు. అనంతరం స్వామి వారి కల్యాణమహోత్సవం నిర్వహిం చారు. పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. గంపల ఊరేగింపులో కార్పొరేటర్ పుష్పానగేశ్ పాల్గొ ని గంపను ఎత్తుకొని స్వామివారికి సమర్పిం చారు. ఆలయ కమిటీ సభ్యులు, కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'సీ విజిల్'ను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 31: బాధ్య తగల పౌరులుగా ఎన్నికల్లో అక్రమాలు, ఉల్లంఘనపై ఫిర్యాదు చేయాలనుకుంటే సీ విజిల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని జి ల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కమిషన్ రూపొందించిన సీవిజి ల్‌ను మొబైల్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఎన్నికల నియమావళికి భిన్నంగా ఉన్న దేనిపైన అయినా ఫిర్యాదు చేయవచ్చన్నారు. డబ్బు పంపిణీ, ఉచితాలు, ఓటర్లను ప్రలోభపె ట్టినా, మద్యం సరఫరా చేసినా, నేరపూరిత చర్యలతో భయభ్రాంతులకు గురి చేసినా, లెక్కకు మించి ఖర్చు చేసినా, మతపరమైన ప్రసంగాలు చేసినా, ఫిర్యాదులను తాజా ఫొటోలు తీసి, వీడియోలు, ఆడియో రికా ర్డు ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. 100 నిమిషాలలోపే ఉల్లంఘనలపై చర్య లు తీసుకుంటామని స్పష్టం చేశారు.

కొడకంచిలో ఎన్ఎస్ఎస్ శిబిరం

జిన్నారం, మార్చి 31: కొడకంచి గ్రామంలో హైదరాబాద్ ఏవీ కళాశాలకు చెందిన ఆర్ట్స్, సైన్స్, కామర్స్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఆది వారం ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ క్యాంపు ఏప్రిల్ 5వ తేదీ వరకు గ్రామంలో నిర్వ హించనున్నారు. రోజుకో కార్యక్రమాన్ని గ్రామంలో విద్యార్థులు చేపట్టనున్నారు. ఆదివారం ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రారం భించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులంతా రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. పరిసరాల పరిశు భ్రత గురించి ప్రజలకు వివరించారు. మొత్తం 45 మంది విద్యార్థులు క్యాంపుకు హాజర య్యారు. హేమంత్, శ్రీలక్ష్మి, లోకేశ్‌లు పది హేను మందికి ఒకరు టీం లీడర్‌గా వ్యవహరించారు.

చెరువుల పరిరక్షణ అందరి బాధ్యత

రామచంద్రాపురం, మార్చి 31: చెరు వుల పరిరక్షణ బాధ్యత అందరిపై ఉందని మంథన్ స్కూల్ ప్రిన్సిపాల్ సుర్జీత్‌సింగ్ అన్నారు. ఆదివారం తెల్లాపూర్‌లోని మేళ్ల చెరువు పరిసరాల్లో మంథన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చెరువు పరిసరాల్లోని చెత్తాచె దారం, ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లను తొలిగిం చారు. అనంతరం చెరువు పరిసరాల్లో నివాసం ఉండే వారికి చెత్త వేసుకోవడానికి టబ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెరువులను కలు షితం చేయకుండా కాపాడుకోవాలన్నారు. చెరువులతో భవిష్యత్ తరాలకు కలిగే ప్రయోజనాలను వివరించారు.

2న జిన్నారం ఎంపీపీపై అవిశ్వాసం

జిన్నారం, మార్చి 31: జిన్నారం ఎంపీ పీపై బీఆర్ఎస్ సభ్యులు పెట్టిన అవిశ్వాసంపై అధికారులు ఏప్రిల్ 2న సమావేశం నిర్వహిం చనున్నారు. రెండు రోజుల క్రితమే మండల పరిషత్ అధికారులు ఎంపీటీసీ సభ్యులకు అవిశ్వాసంపై నోటీసులు అందజేశారు. కాగా ఎంపీపీ పీఠాన్ని దక్కించుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఫిబ్రవరి 2న ఎంపీపీపై బీఆర్ఎస్ సభ్యులు అవిశ్వాసా నికి ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందజే శారు. 26న అవిశ్వాసం నిర్వహించేందుకు తేదీని నిర్ణయించారు. కాంగ్రెస్ ఎంపీటీసీలు కోర్టును ఆశ్రయించడంతో స్టే వచ్చింది. దీంతో అవిశ్వాసం వాయిదా పడింది. అవి శ్వాసాలపై విధించిన స్టేలను తొలిగించి ఏప్రిల్ 2వ తేదీలోపు సమావేశాలను నిర్వ హించాలని కోర్టు ఆదేశించింది. దీంతో జిన్నారం ఎంపీపీ పీఠంపై అవిశ్వాస సమా వేశం అనివార్యమైంది. మార్చి 30 వరకు బీఆర్ఎస్‌కు ఐదుగురు ఎంపీటీసీలు, కాంగ్రె స్‌కు ముగ్గురు ఎంపీటీసీల బలం ఉండగా మార్చి 31న శుక్రవారం బలాబలాలు తారు మారు అయ్యాయి. వైస్ ఎంపీపీ, ఊట్ల ఎంపీ టీసీ గంగురమేశ్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రె స్‌లో చేరడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఎంపీ టీసీలు చెరో నలుగురు ఉన్నారు. దీంతో 2న జరిగే అవిశ్వాస సమావేశంలో ఏం జరగబో తోందనేది ఉత్కంఠగా మారింది. ప్రస్తుతం దీనిపైనే మండల ప్రజలు ఆసక్తిగా ఉన్నారు.

కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం



అండూరులో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

జిన్నారం, మార్చి 31: మండలంలోని అండూరు, సోలక్‌పల్లి గ్రామాల్లో బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ఆదివారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. బీజేపీ మండలాధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా, మండల నాయ కులు రెండు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. నరేంద్రమోదీ నాయకత్వాన్ని బల పరచాలని, మెదక్ బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘు నందన్‌రావుకు ఓట్లేసి భారీ మెజార్టీతో గెలి పించాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ మాజీ కన్వీనర్ నర్సింగ్‌రావు, జిల్లా ఉపాధ్య క్షుడు ప్రతాప్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ, రాజుగౌడ్, ప్ర ధాన కార్యదర్శులు రాజు, వెంకటేశ్, నాయ కులు శంకర్, సతీశ్, ఎల్లేశ్‌యాదవ్, సీతారా జుయాదవ్, సీహెచ్ వెంకటేశ్, సాయి, లడ్డు, వీరేశ్, అశోక్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ బీబీ పాటిల్

జహీరాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తా

కోహీర్, మార్చి 31: అభివృద్ధిలో వెను కబడిన జహీరాబాద్ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎంపీ బీబీ పాటిల్ పేర్కొన్నారు. ఆదివారం జహీ రాబాద్, అల్లోల్, ఆనెగుంట, కోహీర్ పట్ట ణంలో బీజేపీ కార్యకర్తలతో ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీబీ పాటిల్ మాట్లాడుతూ జహీరాబాద్ నియో జకవర్గాన్ని పదేండ్లలో కొంతవరకు అభి వృద్ధి చేశానని చెప్పారు. తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీని చ్చారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో ఢిల్లీ వసంత్, ఉమాకాంత్ పాటిల్, గోవర్ధన్‌రెడ్డి, వైద్య నాథ్, కిష్టయ్య, విద్యాసాగర్, వేమారెడ్డి, రమేశ్, కృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

మ్యూజిక్ అకాడమీ ప్రారంభం

అమీన్‌పూర్, మార్చి 31: సంగీత పరిశ్ర మలో సుప్రసిద్ధ సంస్థగా పేరుగాంచిన మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్ ఆధ్వ ర్యంలో ముజిగల్ 8వ సంగీత అకాడమీని బీరంగూడలో ఆదివారం ప్రారంభించారు. సుమారు 500 మంది విద్యార్థులను పలు బ్యాచ్‌లుగా చేసి పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్ణాటక వోకల్స్, హిందుస్థానీ వోకల్స్, వెస్టర్న్ వోకల్స్‌లలో శిక్షణ ఇచ్చేం దుకు ఏర్పాట్లు చేశారు. మొదటి నెల ఉచి తంగా బోధన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అకాడమీని కాంగ్రెస్ పటాన్ చెరు నియోజకవర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివా స్‌గౌడ్ హాజరై ప్రారంభించారు.

70 కిలోల గంజాయి సీజ్

నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

కోహీర్, మార్చి 31: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు శనివారం రాత్రి జహీరాబాద్ పట్టణంలో సోదాలు నిర్వహించి 70 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రశేఖర్, ఎస్సై భరత్‌కుమార్ ఆదివారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నుంచి కర్ణాటకలోని బీదర్‌కు కారులో తరలిస్తుండగా జహీరాబాద్ పట్టణం లోని శివాలయం వద్ద పట్టుబడింది. మల్చెల్మ గ్రామానికి చెందిన మహమ్మద్ మోయిన్, జహీరాబాద్ నాసీబ్ కాలనీకి చెందిన మహ మ్మద్ ఖాజా, మీన్‌పూర్ తండాకు చెందిన శ్రీనివాస్, శాంతినగర్‌కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితుల నుంచి 70కిలోల గంజాయితో పాటు ఓ కారు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

భక్తిశ్రద్ధలతో ఈస్టర్ వేడుకలు

క్రీస్తు మళ్లీ పుట్టిన రోజును పురస్కరించుకుని నిర్వహించే పండుగ ఈస్టర్ వేడుకలను క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకొన్నారు. ఆదివారం గ్రామాలు, పట్టణాల్లో చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి ఆటపాటలతో సందడి చేశారు. భజన కీర్తనలు ఆలపించారు. పాస్టర్లు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను వివరించారు. న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ పూలిగుంత బేతెస్థ చర్చిలో రక్తదాన యువకులు శిబిరం ఏర్పాటు చేశారు.

-నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మార్చి 31

సంగారెడ్డి: మెథడిస్ట్ చర్చి ఈస్టర్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్: గంగారం చర్చిలో ప్రార్థనలో భక్తులు

న్యాల్‌కల్: హద్నూర్‌లో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు

న్యాల్‌కల్: రేజింతల్‌లో రక్తదానం చేస్తున్న యువకులు

నందివాహన సేవలో వీరభద్రస్వామి

నంది వాహన సేవలో ఊరేగుతున్న వీరభద్రస్వామి

గుమ్మడిదల, మార్చి 31: జిల్లాలో సుప్రసిద్ధ శైవక్షేత్రమైన బొంతపల్లి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి బ్రహ్మోత్సవాలు కనుల పండువగా కొన సాగుతున్నాయి. మండలంలోని వీరన్న గూడెంలో కొలువుదీ రిన వీరభద్రస్వామి ఆదివారం నందీశ్వర వాహన సేవలో భక్తు లకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో జూని యర్ అసిస్టెంట్ సోమయ్య, ఆలయ పతను దారులు, అర్చకులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

అమీన్‌పూర్